అంతర్జాతీయ వార్తాపత్రిక

# టోనీ అలామో క్రైస్తవ పరిచర్య




నూతన యెరూషలేం అంతర్జాతీయ సంఘాలు

పాస్టర్ టోనీ అలామో    సంపుటం 06000

## మలావి

ప్రియమైన పాస్టర్ టోనీ అలామో,

మీకు శుభములు. మనతండ్రియైన దేవుని ద్వారాను మనప్రభువైన యేసుక్రీస్తు ద్వారాను కృపయు, సమాధానమును కలుగును గాక. మరియు దేవుని పిల్లలమని పిలువబడునట్లు తండ్రి మనకెట్టి ప్రేమననుగ్రహించెనో చూడుడి (1 యోహాను 3:1). పాస్టర్, మీరు నాకు పంపుతున్న సాహిత్యాన్నిబట్టి మీకు వందనాలు. మనప్రభువైన యేసు యొక్క తండ్రి మిమ్మును తనసంపదతో సమృద్ధిగా దీవించునుగాక. నేనూ నా భార్య టెమ్వా సాహిత్యాన్ని, వార్తాపత్రికల్ని పంచడంలో నిమగ్నమై ఉన్నాము. నేను ఒక చిన్న కార్యాలయాన్ని తెరిచాను. చాలామంది ప్రజలు మీసాహిత్యాల్ని తీసుకోడానికి వస్తున్నారు.

*(తరువాయి భాగం 2వ పేజీలో)*



*పాస్టర్ టోనీ అలామో 1986 ఫొటో*

# ఎండిన ఎముకలు

**రచయిత:**
**టోనీ అలామో**

బైబిలులోని పాతనిబంధన గ్రంథంలో ప్రవక్తయైన యెహెజ్కేలుకు దేవుడు ఒక దర్శనాన్ని ఇచ్చాడు. ఆ దర్శనంలో అతడు ఆత్మీయంగా నిర్జీవంగా ఉన్న ఇశ్రాయేలుకు, మరియు ప్రపంచానికి చిహ్నంగా ఉన్న, ఎండిన ఎముకలతో నిండిన ఓ విశాలమైన లోయను చూశాడు. ఆ దర్శనం యేసుక్రీస్తు తొలిరాకను, ఆయన సువార్త ప్రకటనను, దాని ఫలితాల్ని ముందుగా మనకు తెలియచేసింది. దాని ఫలితమేమంటే ఎవరైతే "యెహెూవా [దేవుని] మాట"[1] లను నమ్ముతారో వారిని దేవుడు నరకం నుండి రక్షించి, వారికి నిత్యజీవాన్నివ్వటం.

"నరపుత్రుడా, ఎండిపోయిన ఈ ఎముకలు బ్రదుక గలవా?" (ఆత్మీయంగా నిర్జీవమైన వారు జీవించగలరా?) అని దేవుడు యెహెజ్కేలును ప్రశ్నించగా, అతడు "ప్రభువా! అది నీకే [నీవు వారిని సృజించావు] తెలియుననని"[2] సమాధానం చెప్పాడు. దేవుడు ప్రవక్తతో మరలా ఇలా చెప్పాడు "ప్రవచనమెత్తి ఎండిపోయిన ఈ ఎముకలతో ఇట్లనుము – ఎండిపోయిన ఎముకలారా! యెహెూవా మాట ఆలకించుడి. ఈ ఎముకలకు ప్రభువైన యెహెూవా సెలవిచ్చునదేమనగా – మీరు బ్రదుకునట్లు మీలోనికి జీవాత్మను రప్పించుచున్నాను. నేను మీలో ఊపిరిని నింపుతాను. మీరు తిరిగి జీవితాన్ని పొందగలరు. అప్పుడు నేనే దేవుడినని మీరు తెలుసుకుంటారు."[3]

*(తరువాయి భాగం 2వ పేజీలో)*

**1.** యెహెజ్కేలు 36:1, 4 **2.** యెహెజ్కేలు 37:3 **3.** యెహెజ్కేలు 37:4–5

ఇది పాస్టర్ అలామో రచించిన "మెస్సయ్య" అను పుస్తకం నుండి ప్రచురించిన సీరియల్ లో 24 వ భాగం. ఈ పుస్తకం అంతా పూర్తిగా ఇక్కడ ప్రచురించేవరకూ ఈ సీరియల్ కొనసాగుతుంది.

**ప్రచురణలో మహాద్భుతం**

# మెస్సయ్య

**బైబిలు ప్రవచనాల ప్రకారం**

**"ప్రవక్తలందరు ఆయననుగూర్చి సాక్ష్యమిచ్చుచు న్నారనెను" (అ. కా. 10:43).**
**"గ్రంధపు చుట్టలో నన్నుగూర్చి వ్రాయబడినది" (కీర్తన 40:7; హెబ్రీ 10:7).**

**(B)** యెషయా 53 కొనసాగింపు

**(9) మెస్సయ్య మన బదులుగా పొందిన శ్రమలు, యెషయా 53:4–6, 8, 10–12:**

"నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను... మన అతిక్రమక్రియలను బట్టి అతడు గాయపరచబడెను, మన దోషములనుబట్టి అతడు నలుగ గొట్టబడెను.

*(తరువాయి భాగం 4వ పేజీలో)*

## ఘనా

ప్రియమైన పాస్టర్,

ఎంతోదూరమైన ఘనా నుండి మీకు నేను శుభములు పంపుతున్నాను. "మెస్సయ్య" అనేపేరుగల మీసాహిత్యం చదివిన తర్వాత యేసుక్రీస్తును నా స్వంతరక్షకునిగా అంగీకరించి, ఆయన వచ్చి, సిలువపై మరణించాడని చెప్పడానికి నేను ఉద్రేకపడుతున్నాను. ఇంతకుముందు నేను లోకంలో దేవుని తెలిసికోలేదు, ఆయనకుమారుడైన మెస్సయ్యను కూడా తెలిసికోలేదు, కానీ మీ సాహీత్యం చదవడంద్వారా ఇప్పుడు నేను తప్పిపోయి దొరికాను, నేను చీకటిలో ఉండగా ప్రభువైనదేవుడు నన్ను తనవెలుగు లోనికి తెచ్చాడని గ్రహించాను. కాబట్టి నేను ఒక తిరిగిజన్మించిన క్రైస్తవుడను, సజీవుడైన దేవుని కుమారుడను. ఇప్పటికైతే నాకు బైబిలులేదు, వీలైతే ఒకటి పంపండి. "మెస్సయ్య" అనే పుస్తకం కూడా పంపండి. దేవున్ని తెలుసుకోడానికి సహాయపడే ఇంకా ఇతర పుస్తకాలు ఏవైనా పంపగల్గితే అభినందిస్తాను. నేను ఇప్పుడు కొఫోరిడువాలో పెంతుకొస్తు సంఘానికి వెళ్తున్నాను. మీరుచేస్తున్న మంచి పనులకై దేవుడు మిమ్ములను బహుగా దీవించును గాక.

మీ భవదీయుడు,

డి. ఎఫ్.    కొఫోరిడువా, ఘనా

*ఈ సాహిత్యంలోని ఉత్తరాలన్నీ ఇటీవల అందుకోబడ్డాయి. 2003 నుండి 2005 వరకు.*

# ఎండిన ఎముకలు

(1వ పేజీ తరువాయి)

ఒక దేశంగా తాను పూర్తిగా నశించిపోయానని ఇశ్రాయేలుకు తెలిసి యున్నది.[4] ఈ రోజువరకూ నిరీక్షణ లేకుండా విభజించబడ్డారు. కొంతమంది యూదులు, ఎక్కువమంది యూదేతరులతో కూడిన, ప్రపంచంలోని ప్రతిదేశంలోనుండి వచ్చిన ప్రజలతో దేవుడు మరోగొప్ప దేశమైన రెండవ ఇశ్రాయేలు దేశాన్ని సృష్టిస్తానని దేవుడు యెహెజ్కేలుతో తెలిపాడు.[5] వారంతా "నిజమైన ద్రాక్షవల్లి"[6] గా పిలువబడ్డ క్రీస్తులో ఐక్యమై ఉంటారు. పాపాలతో నశించిన జీవితాలనుండి పునరుద్దరింపబడి, నిత్యజీవం ఇవ్వబడ్డ[7] వారితో అది గొప్ప దేశంగా ఉంటుందని, వారు ఎన్నటికీ దేవునికి వ్యతిరేకంగా విడిపోరని తెలిపాడు. ఇది క్రీస్తు యొక్క పునరుత్థాన శక్తితో అందించిన తొలి పునరుత్థానం.[8]

1964వ సంవత్సరంలో యేసుప్రభువు ద్వారా రక్షింపబడక ముందు, టోనీ ఆలమోగా పిలవబడ్డ బెర్నీ హాఫ్ మన్ అనబడే నేను, పాపాలు చేయడంలో, చెడ్డకార్యాలు చేయడంలో పేరుకల్గి ఉండేవాడిని. అప్పుడు నాలో దేవునిపై అవగాహన శూన్యం. దేవుడున్నాడన్న సంగతి నాకు తెలీదు. దేవుని మాటలు నాకు అభూతకల్పనలు. అసలు ప్రజలు దేవుడిని, లేక తన కుమారున్ని ఎలా నమ్ముతారో అర్థంకాకపోయేది. దేవుడిని నమ్ముతామనేవారిని వేషధారులుగా ఉన్నారని తలంచి, నేను నమ్మకపోయేవాడిని. వారంతా నాలాగో లేక నాకన్నా ఎక్కువగానో పాపాలు చేసినవారే. నేను వారితో తిరిగేవాడిని కాబట్టి, నాకా విషయాలు తెలుసు. మేమంతా జీవం లేని ఎండిన ఎముకల గుట్టల్లా ఉన్నాం. ఎవరైనా నన్ను క్రైస్తవానికి మార్చాలని చూస్తే, నాకు కోపం వచ్చేది. ఎందుకంటే, నా దృష్టిలో బైబిలు అంటే కాలాన్ని వృధా చేసుకోవటం. నేను అనుభవించిన ఆ జీవితంలో ఎటువంటి ఆటలకు, కట్టుకథలకు సమయముండేది కాదుమరి!

మార్కెటింగు పరిశ్రమలో నేను నంబర్ 1 గా ప్రసిద్ది. ఎందరో ప్రఖ్యాతిగాంచిన గాయనీ గాయకులు, నటులు ప్రగతిని సాధించడంలో నా పాత్ర ఉంది. అలాగే గృహోపకరణాల ఉత్పత్తులను ప్రోత్సాహపర్చడంలో కూడాను. ఆ సమయంలో, నేను మార్పు చెందడం, యేసుప్రభువుకు సంబంధించిన కరపత్రాలను వీధిచివర పంచడం, సువార్త ప్రకటించడం, ఆకలిగొన్న ప్రజలకు ఉచిత భోజనం మరియు సదుపాయాలను ఏర్పరచి, ఆదుకోవడం వంటివి నేను పీడకలలో కూడా ఊహించుకోలేని విషయాలు.

60వ దశాబ్దం మధ్యకాలంలొ ప్రపంచం యొక్క పరిస్థితులు బాగుండలేదు. ఆ కాలంలో ప్రపంచంలో మత్తు పదార్థాలు, నైతికవిలువలు లోపించడం నాకు నచ్చలేదు. హిప్పీ ఉద్యమం హాలీవుడ్ లోని సన్ సెట్ బులెవార్డ్, హాలీవుడ్ పట్టాణాన్ని, ప్రపంచాన్ని ప్రభావపరిచినతీరును సహించలేకపోయాను. నా మట్టుకు నేను పవిత్రమైన వాడిని కాను. చిన్న బిడ్డలతో కూడిన కుటుంబాల ముందు చేసే వరకు, ఎవరెన్ని పాపాలు చేసినా, నేను పట్టించుకోలేదు. నా దృష్టిలో ప్రపంచం నశించింది, మరణించింది, శిక్షార్హమైంది, ఎండిపోయింది.[9] పేటిలోనూ నిజంగా విలువలు లేకుండా పోయాయి. నాలాగే వాస్తవాలను గ్రహించిన ఇతరులు, వాస్తవ పరిస్థితులనుండి తప్పించుకోవడానికి నేను మత్తుపదార్థాలకు బానిసనయ్యాను. చర్చీలు కూడా వేషధారులకు కేంద్రాలయ్యాయి. అందరూ అది తెలిసినట్లుగానే ఉన్నారు. ప్రపంచమంతా పాపాలతో మరణించింది.[10] యెహెజ్కేలు దర్శనంలాగే, ప్రపంచమంతా నాకు ఎండిన ఎముకలతో నిండిన లోయలా తోచింది.[11]

నేను తొలిసారి యేసుక్రీస్తును బెవర్లీహిల్స్ కార్యాలయంలో సహజాతీతమైన రీతిలో కలుసుకున్నాను. దేవుడు – తానూ, తన కుమారుడూ ఉన్నారని నాకు నిరూపించినప్పుడు, అది ఎంత భయానకమైనప్పటికీ, ఆసమయంలో ఎంత సంతోషించానో ఎవరూ ఊహించలేరు. ఆయన పరిశుద్ధాత్మ, బలమైన వాక్కు, నా శరీరంలో అణువణువునా ప్రసరించినప్పుడు, ఎంతో ఆనందకరమైన అనుభవాన్ని పొందాను. ఆయన మాటలు నా శరీరంలో ప్రవేశించి నన్ను ముందుకు, వెనుకకు కుదిపివేశాయి. నాలో తన

**4.** యెహెజ్కేలు 37:11 **5.** ఆదికాండము 17:4–16, 22:18, 26:4, 46:3, 48:19, 49:10, నిర్గమ 19:6, 32:10, 1 పేతురు 2:9–10, యోహాను 11:51–52, అపో. కా. 10:34–35, ఎఫెసీ 1:10, ప్రకటన 5:9, 14:6, హెబ్రీ8:8–12, కీర్తన 22:27, యెషయా 2:2 ఇంకా చాలా చాలా **6.** యోహాను 15:1, రోమా 11:17, 19, 23, 24, ప్రకటన 7:4 **7.** 1 పేతురు 2:9 **8.** ప్రకటన 20:5–6, కొలస్సీ 2:12, 3:1, రోమా 15:12, 1 కొరింథీ 15:15, 16, 1 థెస్స 4:16

**9.** మత్తయి 13:39, అధ్యాయం 24, 1 కొరింథీ 15:24, హెబ్రీ 9:26, 1 పేతురు 4:7 **10.** ఎఫెసీ 2:1, 5, కొలస్సీ 2:13 **11.** యెహెజ్కేలు 37:1

## కాలిఫోర్నియా

ప్రియమైన పాస్టర్ అలామో,

దేవుని రక్షణ కవచంతో (ఎఫెసీ 6:10–17), పూర్తిగా యుద్ధంలో ఉంటూ పరిశుద్ధాత్మ యొక్క శక్తితో ఈ ఉత్తరం రాస్తున్నాను. ఇటీవల దేవుని సైన్యంలోని ఒక సహోదరుని సహవాసం, మరియు ఆత్మీయ ఎదుగుదల ద్వారా పరిశుద్ధాత్మ ద్వారా బైబిలులోని కొన్ని సత్యాలు, మర్మాలు బయలు పర్చబడ్డాయి. దేవుడు తాను ఎన్నుకున్న వారిని సిద్ధపరుస్తున్నాడు అని తెలిసికున్నాను. సాహిత్యంలోని ఒక పేజీని చూడడం జరిగింది. దానిద్వారా నేను కొన్ని అవసరమైన నిజాలు తెలిసికోవలసిన అతిముఖ్యమైన సమయంలో దేవుడు మీ సాహిత్యాన్ని నాదృష్టికి తెచ్చాడు. మీపరిచర్య నన్ను చాలా ఆకట్టుకుంది. ప్రవచనాలగురించిన రుచిగలవాటిగురించి చెప్పా మీరు తేనె రాసినట్లుగా కాకుండా పచ్చినిజాల్ని చెప్తున్నారు. నేను పరిశుద్ధాత్మలో ఎదుగునట్లు, సత్యమైన దేవుని ఖడ్గాన్ని కల్గియుండేటట్లు నన్ను మీసభ్యుల లెక్కలోవేసుకుని, మీ తపాలా పట్టికలో నాపేరు చేర్చండి. నేను రాష్ట్ర జైలులో ఉన్నాను కాబట్టి దయచేసి గట్టి బైండింగుతో ఉన్న పుస్తకాలు పంపకండి. నేను విరాళాలు పంపలేకున్నాను, కానీ మీ శక్తిగల పరిచర్య వర్ధిల్లుతూ పూర్తిగా స్థిరపడేటట్లు నేను ప్రార్థిస్తున్నాను.

మీ భవదీయుడు,

బి. యల్. కోర్ కొరాన్, కాలిఫోర్నియా

## మలావి

(1వ పేజీ తరువాయి)

చాలామంది పశ్చాత్తాపమునొంది బాప్తీస్మం తీసుకున్నారు. ఈ చిన్న కార్యాలయం స్కూలు విధ్యార్థులతో, ఇతర సంఘాల ప్రజలతో చాలా రద్దీగా ఉంది. వారు వచ్చి ప్రశ్నలడుగుతారు, తర్వాత తమపాపాలనుండి మారుమనస్సు పొందుతారు, కాబట్టి టోనీ, దయచేసి నాకు చాలా రకాలైన సాహిత్యాల్ని పంపండి. చాలా వార్తాపత్రికల్ని, చాలా "మెస్సయ్య" అనే మీ పుస్తకాల్ని పంపండి. నేను వాళ్ళకు డబ్బుఇస్తున్నట్లుగా పేలమంది ప్రజలు వస్తున్నారు, కానీ నేనిస్తున్నది దేవుని వాక్యం. నేను ప్రజల్ని నదిలో బాప్తీస్మం ఇవ్వడంలో బిజీగా ఉన్నాను. తమ పాపాలనుండి మారుమనస్సు పొందిన కొంతమంది ప్రజలకొరకు నాకు బైబిళ్ళను పంపండి. వీలైతే నాకు కుర్చీలకొరకు $100 సహాయం చేయండి. నేను మీ సువార్త కరపత్రికల గురించి ప్రకటిస్తూ జాంబియా వెళ్ళాను, అక్కడ ప్రజలు యేసును స్వీకరించి పెంబా అనేనదిలో బాప్తీస్మాలు తీసుకున్నారు. మీకరపత్రికలు చేపలు పట్టడానికి ఒక వలవంటిది. మీకు, మీతోబాటు మీ పరిచర్యలో బిజీగా సేవిస్తున్నవారికి దేవునినుండి చాలా ఆశీర్వాదాలు కలుగును గాక.

పాస్టర్ యస్. కె. రుంఫి, మలావి



*డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో – పాస్టర్ అలామో యొక్కవార్తాపత్రికలను పంచుతున్న టోనీ అలామో క్రిష్టియన్ మినిస్ట్రీస్ సహాయ సేవకుడు, యమ్. సి.*

ఉనికి దేదీప్యమానంగానూ, పెచ్చగానూ తోచింది. దేవుని బలమైన చేతి పట్టులాగే, తన ఆత్మ నన్ను బలీయంగా అదిమింది. ఆయన నాతో ఇలా అన్నాడు "నువ్వు నీ కాళ్ళపై నిలబడ్డ ఈ గదిలోని వారందరికీ యేసుక్రీస్తు గురించి, ఆయన భువిపైకి తిరిగి రాకను తెలుపు లేదా నీ మరణం తథ్యం". ఆయన ఆత్మ నా కార్యాలయానికి వచ్చి, నన్ను బలీయంగా తాకినప్పుడు, దేవునికి అమోఘమైన తెలివితేటలున్నాయని నేను గ్రహించాను.[12] అణువణువునా తానే. నా చుట్టూ ఉన్న గాలీ తానే. ఆయనకు గతం నుండి భవిష్యత్తులో జరిగేవాటి వరకు అన్ని విషయాలూ తెలుసు.[13] నేను చేసిన ప్రతీపనీ అతనికి తెలుసునని, నాకు తెలిసి సిగ్గుపడ్డాను. అప్పుడు తాను స్వర్గం, నరకం తప్పక ఉన్నాయని చూపాడు. తనమాటలు వినకపోతే, నేను ఎక్కడికి పెళతానో నాకు తెలుసు – అది స్వర్గం కాదు.

ప్రవక్తలు, అపోస్తలులు దేవుని గురించి తెలిపినట్లుగా, తాను వాస్తవమని, సజీవమని తెలుసుకోవడం నాకు భయానకమైనప్పటికీ,[14] అది అద్భుతం కూడా. దేవుడు భూమినీ, ఆకాశాన్నీ, వాటిలో ఉన్నవాటిని సృష్టించినప్పటి నుండి అవి మారలేదు.[15] తానంటే ఎల్లప్పుడూ నాకు భయం, అభిమానం, గౌరవం, ప్రేమ. ఎల్లప్పుడూ తనను నేను సేవిస్తాను. ఆయన కోసమే నేను ఆయనను, ఆయన కోసం ఎటువంటి శిక్షనైనా అనుభవించడానికి సిద్ధమేనని, ఆయన కోసం నేను సంతోషంగా ప్రాణాలనైనా అర్పిస్తానని నాకు తెలుసు.[16]

దేవుడు నన్ను కార్యాలయం నుండి విముక్తుడిని చేయగానే, నేను ఆయన్ని ప్రశ్నించడం మొదలుపెట్టాను "నీవు నన్ను ఏం చేయమంటావు? నీవు ఏం చెప్పినా నేనది చేస్తాను". కానీ ఆయన నుండి సమాధానం లేదు. ఆయన నన్ను చర్చికి పెళ్ళమంటున్నాడని భావించాను. అతి పెద్ద చర్చిని అత్యుత్తమంగా భావించి, అక్కడికి పెళితే, ఆయన అక్కడ కనిపించలేదు. అప్పుడు పేరే చర్చిలకు పెళ్ళాను. కానీ తానక్కడకూడా లేడు. అప్పుడు నేను, పొడుగు గడ్డంతో, మతపరమైన దుస్తులతో, దేవుని గురించి పూర్తిగా తెలిసినావారిలా కనిపించే వారి అట్టబొమ్మలున్న పుస్తకాలను చదివాను. ఆ పుస్తకాలు తప్పని తెలిసింది. ఎందుకంటే, అవి దేవుడంటే భయపడనవసరం లేదనీ,[17] దేవుడు ప్రజలను భయపెట్టడనీ, పాపాలు చేసినా, నరకానికి పెళ్ళకుండా తప్పించుకోవచ్చనీ తెలిపాయి.[18] అటువంటి దేవుని గురించి నేను బెంగపడలేదు. ఏ దేవుడైతే నన్ను భయపెట్టాడో,[19] నాకు స్వర్గం, నరకం రెండూ చూపాడో, నేనెన్నడూ చేయాలనుకొనని పనిని, ఎవరూ నాచేత చేయించలేకపోయిన పనిని చేయించిన (అనగా యేసుక్రీస్తును గురించి చెప్పడం) ఆ దేవుని అణ్వేషణకై చింతించాను.

బైబిలులో నిజముందని నేనెన్నడూ అనుకోలేదు. ఎందుకంటే బైబిళ్ళు బాగా అందుబాటులో ఉన్నాయి. ప్రజలను మందబుద్ధి గలవారని భావించాను కాబట్టి, సాధారణ ప్రజలు బైబిళ్ళ కోసం పెళితే, వారిని తెలివిలేని వారనుకునే వాడిని. చివరకు బైబిలు చదవడం మొదలుపెట్టాను. అందులో రక్షణ మార్గాన్ని కనుగొన్నాను. క్రైస్తవునిగా ఎలా ఎదగవచ్చో, ఎలా

*(తరువాయి భాగం 7వ పేజీలో)*

**12.** 1 సమూయేలు 2:3, సంఖ్యా 24:16, 1 కొరింథీ 1:25, 2:16, 3:19, కీర్తన 32:8, యోబు 21:22, సామెతలు 2:6, 3:20, 9:10, లూకా 1:77, రోమా 11:33, 2 కొరింథీ 4:6 **13.** కీర్తన 44:21, 1 యోహాను 3:20, 1 కొరింథీ 3:20, కీర్తన 94:11, యెషయా 46:9–10, ప్రకటన 21:6, 22:13

**14.** 2 కొరింథీ 5:11, ఆది 35:5, యిర్మియా 32:21, యోబు 31:23, లేవీయ 26:16, యెహెజ్కేలు 32:32 **15.** మలాకీ 3:6, హెబ్రీ 13:8, ఆది 1:1, అపో. కా. 4:24 **16.** కీర్తన 5:11, 35:19, యోహాను 16:33, రోమా 12:8, 15:13, అపో. కా. 2:28, 20:24, యెషయా 51:11, 61:10, 2 కొరింథీ 8:12 **17.** ఆది 22:12, కీర్తన 112:1, సామెతలు 13:13, 14:16, 28:14, 31:30, ప్రసంగి 7:18 **18.** సామెతలు 8:36, యెహెజ్కేలు 18:2, 4, ప్రకటన 19:20, 20:10, 14, 15, 21:8 **19.** ఆది 2:17, 6:7, 9, 13, నిర్గమ 20:5, 34:7, 32:33, మత్తయి 8:12, 22:13, ప్రకటన 20:15, 2:5, 16, 22–23, 3:3, మార్కు 16:16, యెహెజ్కేలు 3:18, 18:20

## జాంబియా

ప్రియమైన పాస్టర్ టోనీ అలామో,

మనప్రభుపైన యేసుక్రీస్తువారి నామంలో నా సంతోషకరమైన హృదయపూర్వక శుభములు. వాక్యం ప్రపంచనలుమూలలకు వ్యాపించడంవల్ల జీవితాలు రక్షింపబడేటట్లు ఆయన మిమ్మల్ని ఉపయోగించుకోవాలన్న ప్రణాళికనుబట్టి, మీజీవితానికై దేవునికి వందనాలు తెలియజేస్తున్నాను. పాస్టర్ అలామోగారు, నేను నాతోటి పనివానితో చెడ్డకార్యాలనుండి రక్షింపబడక ముందు ఒక విగ్రహారాధికునిగా ఉన్నాను. నేను వార్తాపత్రికలో మీ సందేశం విన్నప్పుడు అది నాహృదయాన్ని సరిచేసింది, దేవుడు నాజీవితాన్ని మారుస్తున్నాడని తప్పక నమ్ముతున్నాను. దేవుడు తననీతిని మనలో పెట్టాలని కోరుకుంటున్నాడని నేనుత్వరగా అర్థంచేసుకున్నాను. పాస్టర్ అలామో, సర్వోన్నతుడైన దేవుని వాక్యాన్ని చదువుటకై నాకు, నాస్నేహితునికి ఒకటి లేక రెండు ఆంగ్ల బైబిళ్ళు పంపించండి. మనప్రభువు సమాధానం మీతో ఉండునుగాక. మీకనికరానికి, విన్నపాలకు జవాబునిచ్చే ఆలోచనాపరులైన వ్యక్తులకు చాలా వందనాలు.

వందనాలు.

జి. యన్. కిత్వే, జాంబియా



అలామో మినిస్ట్రీస్ ఆన్‌లైన్
www.alamoministries.com

## భారత దేశం

మా మిక్కిలి ప్రియమైన, ఆధ్యాత్మికముగా ఆదరింపబడుతున్న సహోదరుడు, నాయకుడు రెవ. టోనీ అలామో,

టోనీ అలామో క్రిష్టియన్ మినిస్ట్రీస్ ఆఫ్ ఇండియా యొక్క సహోదరులనుండి శుభములు. “మెస్సయ్య”, మరి ఇతరసాహిత్యాలు, మరియు పరిశుద్ధ బైబిళ్ళు నేను అందుకున్నప్పుడు నేను సంతోషభరితుడనై కృతజ్ఞుడనయ్యాను. నా క్రైస్తవ సహోదరులు, నేను ప్రార్ధనాపూర్వకంగా ఆంగ్లంతెలిసినవారికి నిజమైన రక్షణ ప్రణాళికను పంచుతూ, ఆంగ్లంరాని వారికోసం, గ్రామాల్లో నివసించేవారికోసమై ఈ ప్రత్యేకమైన సాహిత్యాన్ని మాతృభాషలోని తర్జుమాచేయడానికి ప్రయత్నిస్తున్నాము. చాలామంది ప్రజలు, బస్సు, ఆటోరిక్షా డ్రైవర్లు, హైస్కూలు, వైద్య, ఇంజనీరింగు విద్యార్ధులు, ఫ్యాక్టరీలో పనిచేసేవారు, యజమానులు, ఉపాధ్యాయులు, మరియు ఎంతో ఆసక్తితో ఇవి అందుకున్నవారందరు నిజమైన రక్షణప్రణాళికను తెల్పే ఈసాహిత్యంద్వారా ఆశీర్వదింపబడుతున్నారు. మానగరంలో చాలామంది మీ సాహిత్యం ద్వారా యేసుక్రీస్తును తమ స్వంతరక్షకునిగా అంగీకరించారు.



పాస్టర్ అలామో యొక్క ఆత్మలను సంపాదించే సాటిలేని “మెస్సయ్య” పుస్తకం పంచుతున్న సహోదరుడు టి. ఆర్. – రాజమండ్రి, ఇండియా.

మాపరిచర్యను మీ విలువైన ప్రార్ధనల్లో ఎత్తిపట్టండి.
గౌరవంతో మీ సహ పరిచారకుడు.
మీ భవదీయుడు,
పాస్టర్ యన్. టి రంపచోడవరం
మండల్, ఇండియా

## మెస్సయ్య

*(1వ పేజీ తరువాయి)*

మన సమాధానార్ధమైన శిక్ష అతనిమీద పడెను. అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగు చున్నది... యెహోవా మనందరి దోషమును అతనిమీద మోపెను... అతడు నా జనుల అతిక్రమమునుబట్టి మొత్తబడెను గదా... అతడు తన్ను తానే అపరాధపరిహారార్ధబలిగా చేయబడెను...” (యెషయా 53:10). “ఆయన వారి దోషములను భరించును... ఆయన అనేకుల పాపమును భరించును.”[1]

ఈ అధ్యాయం యొక్క ప్రత్యేకత మన బదులుగా మెస్సయ్య హింసించబడడం. ఈ అద్భుతమైన అధ్యాయం కేవలం 12 వచనాలు కలిగి ఉన్నా, మనబదులుగా అర్పించబడిన బలి అనే సిద్ధాంతాన్ని ఇది 14 సార్లు ప్రకటిస్తుంది. ఈ భాగమంతా (యెషయా 52:13–53:12) ఈ విషయంతో నిండిపోయి, ప్రభువైన యేసు “మన కొరకు... పాపంగా చేయబడే” (2 కొరింధీ 5:21) వరకు, “మన పాపాలకొరకు మరణించే” (1 కొరింధీ 15:3) వరకు ఈ మర్మం తెలియబడలేదు.

యెహోవా “మనందరిదోషములను ఆయన మీద మోపెను” (యెషయా 53:6). మానవ జాతిమీద పడవలసిన న్యాయార్ధమైన తీక్షణ కిరణాలు దైవ విమోచకుడైన మెస్సయ్యమీద పడ్డాయి. దేవుని కృప మనబదులుగా క్రీస్తు చేసిన ఆ ప్రాయశ్చిత్తము ద్వారా ఎంత ఆశ్చర్యమైనదిగా కనబడుతుంది! కాబట్టి అదేసమయంలో సిలువ క్రీస్తు యొక్క లోతైన అవమానము, అయినా అది ఆయనకు ఉన్నత మహిమ – మరియు మనుష్యులకు రక్షణ తీసుకు రావడానికి మార్గం.

ప్రభువైన యేసు వచ్చినప్పుడు ఈ మెస్సయ్య గురించిన ప్రవచనాలను ఆయన ప్రాయశ్చిత్త మరణం ద్వారా నెరవేర్చాడు. “తన శరీరమందు మన పాపములను మ్రాను మీద మోసికొనెను” (1 పేతురు 2:24).

**(10) మెస్సయ్య ఇష్టపూర్వకంగా, పిర్యాదు చేయకుండా హింసించబడతాడు. యెషయా 53:7:**

“ఆయన దౌర్జన్యము నొందెను బాధింపబడినను అతడు నోరు తెరువలేదు వధకు తేబడు గొఱ్ఱెపిల్లయు బొచ్చు కత్తిరించువానియెదుట గొఱ్ఱెయు మౌనముగా నుండునట్లు అతడు నోరు తెరవలేదు.”

మిగిలిన వారు బాధించబడినప్పుడు, ముఖ్యంగా అన్యాయంగా బాధించబడినప్పుడు వారు గొణగటం లేదా పిర్యాదు చేయడం చేస్తారు. కానీ బాధించబడిన మెస్సయ్య అలాకాదు. ఆయన తనకు తాను “మన పాపాలు భరించడమనే” అప్పగించబడిన పనికి ఇష్టపూర్వకంగా అప్పగించుకుని, వధకు తేబడు గొఱ్ఱెవలే వెళ్ళాడు. అది యెహోవా చిత్తం కాబట్టి ధైర్యంగల గంభీరమైన నిశ్శబ్ధంతో మెస్సయ్య చివరి వరకు సహిస్తాడు. ఇక్కడ మనం అర్ధం చేసుకోలేని అనంతమైన ప్రేమ యొక్క మర్మాన్ని చూస్తాం.

క్రొత్తనిబంధనలో క్రీస్తు అయిన యేసు కొట్టబడి, తప్పుగా ఆరోపించబడి, నిరాదరించబడి, హేళన చేయబడి, ఉమ్మివేయబడి, హింసించబడి, దురుసుగా ప్రవర్తించబడి, కొరడా దెబ్బలు కొట్టబడి, సిలువవేయబడినప్పుడు అక్కడ ఆగ్రహజ్వాలలు లేవు, తనను చంపుతున్నవారి పట్ల నేరం ఆరోపించడంలేదు, బిగ్గరైన పిర్యాదులేదు, కానీ ఒక ప్రార్ధన మాత్రమే ఉంది. చాలామంది తప్పుడు సాక్షులు ఆయనకు వ్యతిరేకంగా చెప్పిన తర్వాత ప్రధాన యాజకుడు అన్నాడు, “నీవు ఉత్తరమేమి0యు చెప్పవా?... అని ఊరకుండెను” (మత్తయి 26: 59–63).

సిలువ మరణం యొక్క చిత్రహింస

---

1 మనబదులు ప్రాయశ్చిత్తం చేయడమనే సిద్ధాంతాన్ని ఈ భాగంలో చాలా రకాలుగా చూపిస్తున్నాడు. ప్రజలు దాన్ని తప్పించుకోవడమనేది అసంభవం.



*టోనీ అలామో క్రిష్టియన్ మినిస్ట్రీస్ నుండి పాస్టర్ అలామో యొక్క ఆత్మలను సంపాదించే సాహిత్యం, కింగ్ జేమ్స్ ఆంగ్ల అనువాదమైన బైబిళ్ళను అందుకుంటున్న పాస్టర్ మైక్ ఒమోసెగన్, తన సంఘంలోని కొంతమంది ప్రజలు – సులేజా, నైజీరియా.*

## ఘనా

ప్రియమైన పాస్టర్ టోనీ,

“మెస్సయ్య” అనే మీ పుస్తకాన్ని, పదివార్తాపత్రికల్ని నాకు పంపినందుకు వందనాలు. ఈ సాహిత్యం నా జీవితంలో ఆత్మీయమేలుకొల్పు, దేవునిపని విషయంలో క్రొత్తపట్టుదలను తెచ్చింది. విశ్వాసంలో చల్లారిన కొంతమంది క్రైస్తవ స్నేహితులకు కొన్ని వార్తాపత్రికలను ఇచ్చాను. నేను వారిని దర్శించినప్పుడు మీ వార్తాపత్రికలు చదవడంద్వారా వారందరూ ఆత్మీయంగా ఉత్తేజపర్చబడి బాగున్నారని ఎంతో ఆనందాన్ని వ్యక్త పరిచారు. ఈ ప్రజలు వార్తాపత్రికలకై ఆకలిగొని ఉన్నారు. కాబట్టి దయచేసి 150 వార్తాపత్రికలను, క్రొత్తగామారి, ఎంతో అవసరతలో ఉన్న వారికోసం కొన్ని బైబిళ్ళను పంపండి. వాటిని మీరు నాకు పంపుతారని ఆశిస్తూ కృతజ్ఞతలు తెల్పుతున్నాను. మీరు నమ్మకంగా దేవుని వాక్యాన్ని భోదిస్తున్నందుకు వందనాలు. సర్వశక్తిగల దేవుడు మిమ్మును దీవించును గాక. “విశ్వాసం పర్వతములను కదల్చును”.

క్రీస్తునందు మీ కుమార్తె,

టి. ఓ. కుమాసి, ఘనా

అనుభవిస్తూ యేసు ఇలా ప్రార్ధించాడు: “తండ్రీ వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుము” (లూకా 23:34).

ఈ పద్ధతి అంతా చాలా అసాధారణమై, సహజత్వానికి, మానవ అనుభవానికి వ్యతిరేకంగా ఉంది. ఈ వింతైన ప్రవచనాన్ని అంతకంటే విశేషమైన నెరవేర్పును చూస్తే ఎవరైనా మనస్సుకు తట్టుకుని, నెవ్వెరపోక తప్పదు.

**(11) కారాగారము నుండి, న్యాయస్థానంనుండి తేసుకెళ్ళినప్పుడు మెస్సయ్యకు తన తరుపున వాదించడానికి, ఆయనను నిర్ధోషిగా ప్రకటించడానికి ఏ న్యాయవాదీ ఉండడు (యెషయా 53:8).**

“అన్యాయపు తీర్పు పొందినవాడై అతడు కొనిపోబడెను... అతని తరము వారిలో ఈసంగతి ఆలోచించినవారెవరు?”

“మరణ శిక్ష విచారణ” విషయంలో నేరస్థుని తరుపున ఎవరికైనా ఏదైనా తెలిస్తే వారు ముందుకు వచ్చి ప్రకటించే ఆచారం యూదుల సభకు ఉంది. ఇది నజరేయుడైన యేసు విచారణ విషయంలో పాఠించలేదుకాని, వ్యవహారమంతా ఆత్రంగా, తప్పుడు విచారణగా యూదులసభ ముందు జరగటం తమ స్వంత నియమాలకు, నీతి నిజాయితీల ప్రమాణాలన్నిటికి ఘోరమైన విరుద్ధం.

అవినీతిపరులైన యూదుల అధికారులముందు, రోమా సామ్రాజ్యపు అధికారులముందు యేసు ఒంటరిగా, నిస్సహాయంగా నిలబడవలసివచ్చింది. తన పక్షాన నిలబడడానికి ఒక్కవ్యక్తికూడాలేడు. యూదా ఆయన్ను అప్పగించాడు; పేతురు ఆయన్ను ఎరుగనని ఒట్టు పెట్టుకున్నాడు; మరియు ఇతర శిష్యులు ఆయన్ను “వదలిపేసి, పారిపోయారు” (మత్తయి 26:56). ఆయన సిలువ పరిచర్యచేసినప్పుడు ఆయనకు పరిచారంచేసిన స్త్రీలలో అనేకులు ఆయన సిలువవేయబడినప్పుడు “దూరంగా నిలచి చూసిరి” (మత్తయి 27:55). మానవునిగా అవసరతలో ఉన్న ఘఢియలో ఒక్కవ్యక్తి కూడా ఆయనతో నిలచియుండలేదు.

నిజమే, తర్వాత గంటలకొలది పడినబాధ తన విరగ గొట్ట బడిన శరీరాన్ని మొద్దు బారేటట్లు

*(తరువాయి భాగం 6వ పేజీలో)*

## మెక్సికో

మిక్కిలి అభినందించబడుతున్న పాస్టర్ అలామో,

ప్రపంచంలోని పేర్వేరు ప్రాంతాలనుండి చాలా ఆసక్తికరమైన సందేశాలతో కూడిన మీసాహిత్యం, నేనున్న ప్రదేశానికి కూడా వచ్చింది. ప్రతి మానవునికి తన రక్షణ వర్తమానము అందించడానికి దేవుడు మిమ్మును బలంగా ఉపయోగించుకుంటున్నా డనడంలో సందేహంలేదు. మాదకద్రవ్యాలను తరలించడంవల్ల నేను ఏడున్నర సంవత్సరాలనుండి జైలులో ఉన్నాను. ఇక్కడ ఉన్న గత 2 సంవత్సరాలలో దేవుడు నా దయనీయమైన ఉనికిలో నిజంగా నాకు అసామాన్యమైన వాడుగా చూపించుకున్నాడు. నేను ఈ సంవత్సరం విడిపించబడతానని అనుకుంటున్నాను. నా కుమారులను క్రీస్తువద్దకు తెచ్చుటకు సహాయపడేరీతిగా మెస్సయ్య పుస్తకం, మరియు ఇతర సాహిత్యాన్ని నాకు పంపగలరేమోనని తెలుసుకోవాలనుకుంటున్నాను.

యమ్. ఎ. మన్క్లోవా, కొహిలా, మెక్సికో

**24 గంటలు ప్రార్ధన మరియు సమాచారం ఫోన్ నెంబరు: (479) 782- 7370**

## మెస్సయ్య

(5వ పేజీ తరువాయి)

చేసిన తర్వాత ఆయన తల్లి మరియ, కొంతమంది విశ్వాసులైన స్త్రీలు, మరియు తాను ప్రేమించిన శిష్యుడు యోహాను సిలువ యొద్ద "నిలచిరి"; కానీ ఆయన విచారణ సమయంలోను, ఆయన సిలువవేయబడ్డ సమయంలో కేవలం ఆయన ఒక్కడే ఒంటరిగా మిగిలాడు. యేసువలే ఈ ప్రపంచ చరిత్రలో ఎవరు కూడా తన స్నేహితులు మరియు తనను ప్రేమించినవారిచే పూర్తిగా వదలిపేయబడలేదు.

యేసు సరైన అధికారులచే బంధించబడలేదుగానీ, ఒక గుంపుచే, అల్లరి మూకచే బంధించబడ్డాడు. "బహుజనసమూహము కత్తులు, గుదియలు పట్టుకొని ప్రధాన యాజకులయొద్ద నుండియు, ప్రజలపెద్దల యొద్దనుండియు వచ్చెను" (మత్తయి 26:47). యేసుకూడ వారి అన్యాయపు పద్ధతిని గూర్చి చెప్పాడు: "బందిపోటు దొంగమీదికి వచ్చినట్లు కత్తులతోను, గుదియలతోను నన్ను పట్టుకొనవచ్చితిరా? నేను అనుదినము దేవాలయములో కూర్చుండి బోధించుచున్నప్పుడు మీరునన్ను పట్టుకొనలేదు. అయితే ప్రవక్తల లేఖనములు నెరవేరునట్లు ఇదంతయు జరిగెనని చెప్పెను" (మత్తయి 26:55–56).

ఆయనకు మరణశిక్ష వేయుటకు (మత్తయి 26:59) తప్పుడు సాక్షులను గుమిగూడ్చి వారిచే సాక్ష్యం చెప్పించారు, ఆయనను అన్యాయంగా రాత్రిపూట విచారణ చేశారు. అది అక్రమమైనది.

రోమాన్యాయస్థానంలో రోమా అధికారి అయిన పిలాతు ఆయనను వదలిపేయుటకు కారణాన్ని వెదకుతూ ప్రజలను అడిగాడు, "ఆయన ఏ నేరం చేశాడు?" అని. అతనికి వచ్చిన ఒకేఒక జవాబు ఏమంటే, "సిలువ వేయుము... సిలువ వేయుము" (మత్తయి 27:22–23) అనే తమ నాయకులచే నడిపించబడుతూ అల్లరిమూక యొక్క అరుపులు మాత్రమే.

అప్పుడు పిలాతు హేతువు, న్యాయం గెలవక పోవడం, మరియు "అల్లకల్లోలము" కలగటం చూసినప్పుడు, అతడు బలహీనంగా తన చేతులు కడుగుకొని యేసును సిలువవేయుటకు వారికి అప్పగించాడు (మత్తయి 27:22–26). చరిత్రపుటల్లో ఇది ఘోరమైన అన్యాయం.

కానీ క్రీస్తు యొక్క నిర్దోషత్వాన్ని పిలాతు ఒక్కడే ధ్రువీకరించలేదు – "ఇతనియందు నాకు ఏ దోషము కనబడలేదు" (యోహాను 19:6), కానీ "ఆయన ఏ దోషము చేయలేదు, ఆయననోట ఏ కపటములేదు" (యెషయా 53:9) అని మెస్సయ్యను గూర్చి ప్రాచీనప్రవక్త అన్నాడు.

---

తరువాయి భాగం వచ్చేసంచికలో

## టాంజానియా

ప్రియమైన పాస్టర్ అలామో,

నా ప్రియమైన, దేవునిచే ఇవ్వబడిన పాస్టర్, తండ్రియైన దేవునినుండియు, మరియు మనప్రభువైన యేసునుండియు కృపాసమాధానములు మీమీద, మీ పరిచర్యమీద ఉండునుగాక. నేను టాంజానియాలోని ముసోమాలో ఒక సువార్తికుడను; నేను 1994నుండి సేవిస్తున్న దేవునికి వందనాలు. నాపరిచర్యను ఈదేశం మొత్తానికి, ఇంకా బయటిప్రాంతాలకు విస్తరింప చేయడానికి పనిచేస్తున్నాను. పాస్టర్, నేను మీస్వరంగానీ, ప్రసంగాలుగానీ వినలేదు, లేక ముఖాముఖిగా చూడలేదుగానీ "ఎండిన ఎముకలు", "మెస్సయ్య", మరియు "దేవుని పొలము" అనే అంతర్జాతీయ ప్రసంగికులైన మీ సాహిత్యం అందుకుని చదువుతాను. ఈ సాహిత్యాలద్వారా క్రీస్తుదేహమైన సంఘంగురించి మీప్రస్తుత, భవిష్యత్తు చింత అర్థంచేసుకుంటున్నాను. నేను, ప్రభువులో నాతోటిపనివారు, మీసాహిత్యాల ద్వారా క్రీస్తును అంగీకరించి క్రొత్తగా మార్పునొందిన వాళ్ళం, మేమంతా "బిలీవర్స్ కమ్యూనిటీ చర్చ్" (బి.సి.సి) అని పిలవబడే సహవాసంగా ఏర్పడ్డాం. మీపరిచర్యను తూర్పు ఆఫ్రికా, ముఖ్యంగా టాంజానియాలో, మరియు మారుమూలగ్రామాలకు విస్తరింప చేయాలని మాకోరిక. పాస్టర్, దయచేసి మీరు మాకు సహాయం చెయ్యాలి. మీరు లౌడ్ స్పీకర్లు, ఒక జనరేటర్, మరియు నూతన విశ్వాసులకు బైబిళ్ళు, ఇక్కడి ప్రజలకు సువార్తపరిచర్య చేయడానికి, ఈ సువార్త పరిచర్య అవసరాలు తీర్చడానికై ఉపదేశించే సాహిత్యం పంపగల్గితే, దాన్ని బట్టి దేవుడు మిమ్మును సమృద్ధిగా దీవించును. మంచి కార్యం చేసినందుకు మీ పరిచర్యను దేవుడు దీవించి, మీ ఆత్మీయ జీవితాన్ని పైకి ఎదిగించును గాక. మిమ్మును అభినందిస్తూ మీయొద్దనుండి మంచి జవాబుకై ఆతురతతో ఎదురుచూస్తున్నాము.

క్రీస్తులో మీ,

ఒ.ఇ.యమ్. టాంజానియా, తూర్పు ఆఫ్రికా

## ఘనా

దయగల ప్రియమైన పాస్టర్,

గతవారంలో మీరు పంపిన పెట్టెడు వార్తాపత్రికలు అందుకున్నందుకు ఆనందంగా ఉన్నాను. ప్రియ ప్రభువుసేవకుడా, వాటిని చదువుటకు ప్రజలు చాలా సంతోషపడుతున్నారు. మేము మాబహుమతులనుఎప్పుడూ పంచుకుంటూ ప్రార్థనా కూటములను దర్శిస్తూ ఉన్నప్పుడు గ్రామంలోని మాస్నేహితులు వాటిని చదవడానికి ఎంతో ఆతురపడుతున్నారు, మరికొంతమంది ఆత్మలు ఇతరులనుండి వచ్చిన ఉత్తరాలు చదువుట వలన సేదదీరినవి. మీ సాహిత్యం ఎప్పటికప్పుడు అందుకొనేలాగున మమ్మల్ని మీ తపాల పట్టికలో ఉంచాలని కోరుతున్నాం. మాకు కొన్ని బైబిళ్ళు, మీ సాహిత్యం అవసరం. మీ పరిచర్యనుండి ఉపదేశాలు అందుకోడానికి సంతోషిస్తున్నాం. మీగురించి, మీప్రియకుమారుడైన సీయోను, మరియు మీతో కలసి పరిచర్యచేస్తున్న వారందరిగురించి మేము ప్రార్థిస్తున్నాం. దేవుడు మిమ్మును గొప్పగా దీవించునుగాక! మొదటిగా, ఏవిధముగానైనా మాగురించి ప్రార్థించండి. సర్వశక్తిగల దేవుని మహా శక్తిగల చేతిని ప్రార్థన కదిలిస్తుంది. ప్రార్థనలేకపోతే మనం కేవలం "ఎక్కడపేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు" ఉంటాం. దేవుని పనికై దూరగ్రామాలకు, పర్వతాలకు వెళ్తున్న మావిద్యార్థి స్వచ్ఛంద సేవకులను గూర్చి అడగండి, వారికి ధైర్యం, విశ్వాసం, ప్రేమ కొరకై ప్రార్థించండి. ప్రభువు ఆత్మ మీకు మార్గదర్శకుడిగా, నాయకుడిగా ఉండుగాక. ఆయన మిమ్మును ఎక్కువగా దీవించుటకు జ్ఞాపకముంచుకొనును గాక. మీకు ధీర్ఘాయుష్షు, సమాధానం కలగాలని అడుగుతూ ప్రార్థిస్తున్నాం.

క్రీస్తు ప్రేమతో మిమ్మును ప్రేమిస్తూ,

ఎ. ఎస్. అక్రా, ఘనా

# ఎండిన ఎముకలు

(3వ పేజీ తరువాయి)

ఎంతమందిని యేసుప్రభువు యొక్క రక్షణలోకి నడిపించ గలనో అనే జీవన మార్గదర్శకాలను కనుగొన్నాను.[20]

నేను బెవర్లీహిల్స్ కార్యాలయంలో ఉండగా ఏ విధమైన దేవుని శక్తి నన్ను అలుముకుందో, నేను తొలిసారిగా బైబిలు చదవడం మొదలుపెట్టినప్పుడు కూడా అదేవిధమైన అనుభూతిని పొందాను. అప్పుడు దేవుడు నాకు స్వర్గ, నరకాలను గూర్చి వేరే దర్శనాలను[21] చూపించాడు. "దేవుడా, నన్ను నరకానికి పంపవద్ద"ని నేను బిగ్గరగా ప్రార్థించాను. అప్పుడు నేను స్వర్గాన్ని చూసి, దానిలోని శాంతిని పొందాను.[22] ఆ దర్శనంలో నేను ఆత్మీయంగా గుడ్డివాడిని, నగ్నస్వరూపిని, చిన్నవాడినిగా కన్పించినా, స్వర్గ శాంతిని శాశ్వతంగా పొందగలిగేట్లయితే, అదేవిధంగా ఉండడానికి ఇష్టమేనని దేవునికి తెలిపాను. అప్పుడు నేను మరోసారి నరకం చూసి, దేవుడిని దయతో క్షమించమని మరోమారు బిగ్గరగా ప్రార్థించాను.

20. యోహాను 4:35–36, 15:5, 8, 15–16, ప్రకటన 14:18 21. అపో.కా. 7:55–56, లూకా 16:22–31, ప్రకటన 4:1–11, 15:1–4, 21:2–5, 10–27, 22:1–5, యెషయా 5:14, 14:9, ప్రకటన 14:10–11, 20:10 22. రోమా 5:1, ఎఫెసీ 2:14, ఫిలిప్పీ 4:7, కొలొస్సీ 3:15, 1 థెస్స 5:23, 2 థెస్స 3:16

అప్పుడు తండ్రి, కుమార పరిశుద్ధాత్మల శక్తి అశాశ్వతమైన నా శరీరంలో ప్రవేశించింది.[23] యేసుప్రభువుపై నమ్మకంతో, తాను నాకై చిందించిన రక్తంతో, నేను విని అనుసరించిన దేవుని మాటలపై విశ్వాసంతో[24] నాలోని పాపాలన్నీ తొలగిపోయినట్లుగా అనిపించింది.[25] నిర్మలమైన, స్వచ్ఛమైన అనుభూతిని పొందాను.[26] యేసుక్రీస్తు వల్ల నాలో ఏదో అద్భుతం జరిగింది, ఆయనే "ఇశ్రాయేలీయుల పరిశుద్ధ దేవుని వాడు"[27]. పాపవిముక్తుడినై, మళ్ళీ పాపాలు చేయకుండా సరిక్రొత్త శక్తిని పొందినందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ విషయాలు ప్రపంచమంతటికీ తెల్పాలని, వారు ఆయన్ను తెలిసికొని నిత్యజీవంకలిగి యుండవచ్చని తెలపాలనుకుంటున్నాను.

ఈ 31 సంవత్సరాలు క్రీస్తు కొరకు పరిచర్యలో గడిపిన తరువాత కూడా, బైబిలు చదివిన ప్రతి సారి, ఒకప్పుడు బాగా ఎండిన ఎముకల్లోకి స్వర్గం నుండి వచ్చిన ఆత్మీయ మూలుగ ప్రసరించినట్లే అనుభూతిని పొందుతాను. దేవునియొక్క మాటల శక్తి, నా ఆత్మీయ నరాలను ఒకప్పటి ఈ ఎండిన

(తరువాయి భాగం 8వ పేజీలో)

23. 2 కొరింథి 6:16, 1 పేతురు 2:5, లేవీయ 26:11–12, యోహాను 14:16, 1 యోహాను 3:24 24. హబక్కూకు 2:4, మత్తయి 17:20, లూకా 7:50, అపో.కా. 20:21, 26:18, రోమా 1:17, 3:28, 5:2, 10:17, 11:20, గలతీ 2:16, 3:11, ఎఫెసీ 2:8, 3:17, హెబ్రీ 10:38 25. మార్కు 14:24, యోహాను 6:53, అపో.కా. 20:28, రోమా 3:25, 5:9, ఎఫెసీ 1:7, 2:13, కొలస్సీ 1:14, 20, హెబ్రీ 9:12, 14, 22, 1 పేతురు 1:18–19, ప్రకటన 1:5, 5:9 26. 1 యోహాను 1:7, హెబ్రీ 10:19–22, ప్రకటన 1:5, 7:14 27. కీర్తన 89:18, అపో.కా. 3:13–14

## మా 24 గంటల ప్రార్థన, సమాచారం ఫోను నుండి:

మెక్ ఆలిస్టర్ గ్రంథాలయం, ఫుల్లర్ వేదాంత పాఠశాల, పేసడీనా, కాలిఫోర్నియా నుండి డి. ఆర్. ఫోన్ చేసి చెప్పారు, ఆయన 2 వార్తాపత్రికలను నేలమీద కనుగొని వాటిని చదివాను అని. ఆయన వాటిని ఇష్టపడి, తపాలా పట్టీకలో తన పేరును ఉంచ వలసినదిగా కోరారు. పాస్టర్ అలమో రాసిన ప్రతి వార్తాపత్రికను, ఇతర సాహిత్యాన్నంతటిని తనకు పంపించవలసిందిగా కోరారు. దేవుని వాక్యం గురించి, పాస్టర్ అలామో గురించి రీసెర్చ్ చేసేవారు, ఆ గ్రంథాలయానికి వచ్చేవారు తెలిసికోవాలని ఈ సాహిత్యం అందుబాటులో ఉండునట్లు పాస్టర్ అలామో యొక్క సాహిత్యం అంతా తాను సమకూర్చుకోవాలని అనుకుంటున్నారు. ఆయన దీనిగురించి చాలా ఉద్రేకభరితులయ్యారు. గ్రంథాలయంలోని బీరువాల్లో ఒకదాన్ని పూర్తిగా పాస్టర్ అలామో సాహిత్యంతో నింపాలని ఇష్టపడుతున్నాడు. పాస్టర్ అలామో ఉన్నదున్నట్లు చెప్పారని ఆయన అన్నారు.

## నైజీరియా

ప్రియమైన పాస్టర్,

ప్రభువైన యేసుక్రీస్తునామంలో శుభములు. ఆమెన్. మీరు నాకు పంపిన వార్తాపత్రికలు పంచబడ్డాయి. మనుష్యుల జీవితాల్లో అది తీసుకువచ్చిన మార్పులను చూస్తే నేనే ఆశ్చర్యపడ్డాను, మరియు వాళ్ళు మీకురాస్తామని మాట ఇచ్చారు.

నా సువార్త పరిచర్యలో పంచడానికి, స్నేహితులు, కుటుంబసభ్యులు, మరియు ప్రభువైన యేసుక్రీస్తును గూర్చి ఎక్కువగా తెలిసికోవాలని ఆసక్తిగా ఉన్న ఇతర ప్రజలకొరకై "మెస్సయ్య" అనే పుస్తకం 25 కాపీలు, 150 వార్తాపత్రికలు, కొన్ని బైబిళ్ళు, ఇతర సువార్త పత్రికలు పంపాలని కోరుతున్నాను. నేను నిజంగా నైజీరియాలో మీయొక్క పరిచారకులలో ఒకనిగా ఉండాలని అనుకుంటున్నాను. దాని బాధ్యత ఏంటో నాకు తెలుసు. మీజీవితంపైన, మీ పరిచర్యపైన దేవుని హస్తం ఉండటం నేను చూసాను. నేను మీజీవితంపైన, మీ పరిచర్యపైన ఉన్న ఆ దేవుని శక్తి, ఆశీర్వాదంలో పాలిభాగస్తుడనవ్వాలనుకుంటున్నాను. మీ యొద్ద నుండి వినాలని, పొందాలని ఎదురుచూస్తూ వేచి ఉంటాను.

ప్రభువునందు మీ,

ఆర్. యమ్. పోర్ట్ హర్ కోర్ట్, నైజీరియా

## జాంబియా

ప్రియమైన పాస్టర్ టోనీ అలామో,

మీకు ఈ ఉత్తరం రాయడానికి నేను చాలా సంతోషిస్తున్నాను, పాస్టర్, ఎలాఉన్నారు? సర్వశక్తిగల దేవుని కృపవల్ల మీరు క్షేమమని తలుస్తాను. నేను మీ ప్రపంచ వార్తాపత్రికయైన "నాయకులు మరియు కట్టుకథలు" చదివాను. దేవుడు అద్భుతరీతిలోదాన్ని నా దృష్టికి తెచ్చాడు. అది చదివాక, నేను చాలా ఆశీర్వదించబడి, మీకు రాయాలని ఆశపడ్డాను. నశించుచున్నవారు, రక్షణలేనివారు రక్షణ పొందేటట్లు వారి జీవితాల్లో క్రీస్తు స్థిరపడేటట్లు అద్భుతమైన మీసందేశాల కొరకై వందనాలు. మీసాహిత్యం ద్వారా చాలామంది క్రీస్తును అంగీకరించారు, మరియు సాతాను నుండి విడిపించబడ్డారు. దేవుడు మిమ్మును ఆర్థికంగా, భౌతికంగా, ఆత్మీయంగా దీవించును గాక. పాస్టర్, నేను 5 సం॥ల క్రితం వివాహమాడిన యౌవనస్థురాలను. నేను 2 సం॥ల క్రితం యేసుక్రీస్తుకు నాజీవితం అర్పించాను, దేవుడు నా పట్ల తనకృప చూపిస్తున్నాడు. నేను యేసుక్రీస్తును గూర్చిన నిజమైన సత్యంతో ఇతరులకు యేసువార్తను ప్రకటించాలనే దర్శనంకల్గి ఉన్నాను. ఆఫ్రికా స్త్రీలుగా, సాంప్రదాయపరమైన ఆచారాలనుబట్టి మేము శతాబ్దాలతరబడి గొలుసులతో బంధించబడిఉన్నాము,కాబట్టి నన్ను నేను నిజంగా ప్రభువుకు సమర్పించుకోవాలనే ఆశతో ఉన్నాను. పాస్టర్, నేను నశించిపోతున్న ఆత్మలయొద్దకు వెళ్ళి యేసురక్తంద్వారా వచ్చేరక్షణ గూర్చి ప్రకటించడానికి సహాయంగా నాకు బైబిళ్ళు, పుస్తకాలు, పత్రికలు, టేపుచేయబడిన దేవుని గూర్చిన ప్రసంగాలు, ఇంకా ఎక్కువ సాహిత్యం నాకు పంపాలని కోరుతున్నాను. చివరగా, బైబిల్ స్టడీకు పుస్తకాలు, టేపు చేయబడిన పాటలు పంపాలని కోరుతున్నాను.

క్రీస్తునందు మీ,

యల్. యమ్. ఇసోకా, జాంబియా

# ఎండిన ఎముకలు

(7వ పేజీ తరువాయి)

ఎముకలకు చుట్టూ పెట్టి, వాటిని ఆత్మీయ రక్షణకవచం అనే కండరాలతో, చర్మంతో కప్పింది. దేవుని ప్రతి మాటా, పరిశుద్ధాత్మ ఊపిరిని నా ఆత్మలో నింపిన అనుభూతిని పొందుతూనే ఉన్నాను. తద్వారా ఇన్నాళ్ళూ సాతాను నాపైకి విసిరిన అగ్నిబాణాలకు ఎదురొడ్డి నిలిచి, వాటిని ఆర్పే శక్తిని పొందాను. మనము యేసుక్రీస్తు ద్వారా "విజయాన్ని పొందుతూ"[28] ఉన్నామని, తనలో ఐక్యత చెంది "సంపూర్ణులమై" ఉన్నామని[29] ప్రతీరోజు ఇంకా ఎక్కువగా తెలుస్తూ ఉంది. అలాగే దేవుని ప్రతి మాటను అనుసరించడం ఎంత ముఖ్యమో కూడా తెలుసు. యేసుక్రీస్తు మేఘాలలో పరలోకానికి వెళ్ళడానికి కొన్ని క్షణాలముందు ఇలా అన్నాడు. "మరియు మీరు సర్వలోకానికి వెళ్ళి సర్వ సృష్టికి సువార్త ప్రకటించుడి".[30] (ప్రతి ఎండిన ఎముకకు, ఆత్మీయంగా మరణించిన వారికి వాళ్ళు దేవుని మాట వినేటట్లు ప్రకటించుడి.[31]) "నమ్మి బాప్తీస్మం పొందినవాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష [శాశ్వతంగా నరకంలో] విధించబడును".[32]

మీరూ నాలాంటి వారే ఐతే, శిక్షింపబడటానికి బదులుగా రక్షింపబడాలని కోరుకుంటే, దేవుడిని ఈ విధంగా ప్రార్ధించండి:

28. రోమా 8:37, 1 యోహాను 4:3–4 29. కొలస్సీ 2:10

30. మార్కు 16:15, లూకా 14:23 31. యెహెజ్కేలు 37:4, 2 రాజులు 20:16, యెషయా 1:10, యిర్మియా 2:4 32. మార్కు 16:16, 2 థెస్స 2:12

## ప్రార్ధన

**నా ప్రభువా, నాదేవా! పాపిని నాపై దయ చూపు.[1] యేసు క్రీస్తు జీవంగల దేవుని కుమారుడని నమ్ముచున్నాను.[2] ఆయన సిలువపై మరణించి, నాపాపాలన్నిటికి క్షమాపణ కొరకై ఆయన ప్రశస్థమైన రక్తాన్ని చిందించాడని నమ్ముచున్నాను.[3] పరిశుద్ధాత్మ యొక్క శక్తితో దేవుడు యేసును మృతులలో నుండి లేపాడనియు,[4] ఆయన ఈ క్షణమందు దేవుని కుడి భుజం వలే శక్తికలిగి కూర్చుని ఈ నా ప్రార్ధనను, నా పాపాల ఒప్పుదలను వింటున్నాడని నమ్ముచున్నాను.[5] యేసుప్రభూ, నాహృదయద్వారాన్ని తెరిచి, నా హృదయంలోకి రమ్మని నిన్ను ఆహ్వానించుచున్నాను.[6] కల్వరి వద్ద సిలువలో నాస్థానంలో నువ్వుండి చిందించిన నీ ప్రశస్థమైన రక్తములో నా కుళ్ళిపోయిన పాపాల్ని కడిగివెయ్యి.[7] యేసు ప్రభూ, నువ్వు నన్ను ప్రక్కకు త్రోసివెయ్యక, నా పాపాల్ని క్షమించి నా ఆత్మను రక్షిస్తావని నీ వాక్యమైన బైబిలు చెబుతుంది కాబట్టి ఇది నువ్వు చేస్తావని నాకు తెలుసు.[8] నన్నేకాదు, నువ్వెవరినీ ప్రక్కకు త్రోసివెయ్యవని నీ వాక్యం చెబుతుంది.[9] అందుకే నా ప్రార్ధనను నువ్వు విన్నావనీ, దానికి సమాధానమిచ్చావనీ, నేను రక్షింప బడ్డాననీ నాకు తెలుసు.[10] యేసుప్రభూ, నా ఆత్మను రక్షించినందుకు నీకు కృతజ్ఞతాభివందనాలు. నువ్వు ఆజ్ఞాపించినట్లు చేస్తూ ఇకముందు పాపాలు చెయ్యకుండా నీకు కృతజ్ఞత చూపిస్తాను యేసుప్రభూ.[11]**

**1** కీర్తన 51:5, రోమా 3:10–12, 23 **2** మత్తయి 26:63–64, 27:54, లూకా 1:30–33, యోహాను 9:35–37, రోమా 1:3–4 **3** అ. కా. 4:12, 20:28, రోమా 3:25, 1 యోహాను 1:7, ప్రకటన 5:9 **4** కీర్తన 16:9–10, మత్తయి 28:5–7, మార్కు 16:9, 12, 14, యోహాను 2:19, 21, 10:17–18, 11:25, అ. కా. 2:24, 3:15, రోమా 8:11, 1 కొరింథి 15:3–7 **5** లూకా 22:69, అ. కా. 2:25–36, హెబ్రీ 10:12–13 **6** 1 కొరింథి 3:16, ప్రకటన 3:20 **7** ఎఫెస్సీ 2:13–22, హెబ్రీ 9:22, 13:12, 20–21, 1 యోహాను 1:7, ప్రకటన1:5, 7:14 **8** మత్తయి 26:28, అ. కా. 2:21, 4:12, ఎఫెస్సీ 1:7, కొలస్స 1:14 **9** మత్తయి 21:22, యోహాను 6:35, 37–40, రోమా 10:13 **10** హెబ్రీ 11:6 **11** యోహాను 5:14, 8:11, రోమా 6:4, 1 కొరింథి 15:10, ప్రకటన 7:14, 22:14

ఈ ప్రార్ధన ద్వారా నువ్వు రక్షణ పొందావు, కానీ ఇది దేవుని రక్షణలో ఎదగడానికి ఎక్కవలసిన ఐదుమెట్లలో మొదటిది. రెండవ మెట్టు ఏమంటే, నిన్ను నీవు ఉపేక్షించుకుని ప్రతి రోజు నీ సిలువనెత్తుకుని నడవటం, ఎందుకంటే నీవు చెయ్యాలనుకున్న పాప సంబంధమైన ఈలోక కార్యాలు చేయక, దేవుడు చెయ్యమంటున్న కార్యాలు చేయడానికి. క్రీస్తు మరణించి పాతిపెట్టబడినట్లే, మనం వీటన్నిటిని చంపి పాతిపెట్టాలి. ఆదాము యొక్క పాపభరిత జీవితం నుండి క్రీస్తు యొక్క పాపరహిత జీవితంలోనికి పునరుత్థానం చెందడం మూడవ మెట్టు. దేవుడిచ్చిన అధికారాన్ని అందుకునే స్థాయికి నువ్వు ఎదగడం నాల్గవమెట్టు. భూమిమీదకు పరలోకరాజ్యాన్ని తీసుకొచ్చే ఉద్దేశ్యంతో దేవుడిచ్చిన అధికారాన్ని ఉపయోగించడం ఐదోమెట్టు. దేవుని వాక్యాన్ని నువ్వు బాగా నేర్చుకోవాలి, ఆటు తర్వాత దేవుని వాక్యానికి లోబడి అది చెప్పినట్లు చెయ్యాలి. అప్పుడు సంఘం, ప్రపంచం, నీవు దేవుని వాక్యానికి, దేవుని క్రమానికి, ఆయన అధికారానికి లోబడటాన్ని చూస్తుంది.

ప్రభువుకు స్తోత్రములు. దేవుడి నీకు మెండుగా ప్రతిఫలమిచ్చునుగాక!

పాస్టర్ టోనీ అలామో

*పాస్టర్ అలామో సాహిత్యం, మరియు "మెస్సయ్య" గ్రంథం చాలా భాషల్లో లభ్యమవుతున్నాయి.*

పాస్టర్ టోనీ అలామో గారి రేడి యో ప్రసారాలు అమెరికా సంయుక్త రాష్ట్రాలు, కెనడా, మరియు ప్రపంచమంతటా వినవచ్చు. మీ ప్రాంతంలో పాస్టర్ అలామో గారి రేడియో ప్రసారం ఏ స్టేషన్లో జరిగేది తెలుసుకోటానికి దయచేసి info@alamoministries.com కు ఈమెయిల్ చేయండి లేక (479) 782-7370 కు ఫోన్ చేయండి. పాస్టర్ టోనీ అలామో గారి వెబ్ సైట్ www.alamoministries.com ను దర్శించండి లేక ఆయన ప్రసంగాలను www.wmqm1600.com లో వినండి.

యేసు క్రీస్తు కొరకు ఆత్మలను సంపాదించండి. పాస్టర్ అలామో గారి సావార్తిక సాహిత్యం మరియు టేపులను పంచండి. వివరాలకు info@alamoministries.com కు ఈమెయిల్ చేయండి లేక 479-782-7406 కు ఫాక్స్ చేయండి.

**Tony Alamo, World Pastor, Tony Alamo Christian Ministries Worldwide • P.O. Box 6467 • Texarkana, Texas 75505 USA**

**24 గంటలు ప్రార్ధన మరియు సమాచారం ఫోన్ నెంబరు: (479) 782-7370 • ఫాక్స్: (479) 782-7406**

**www.alamoministries.com**

ప్రభువును తమ హృదయం, ఆత్మ, మనస్సు, మరియు బలమంతటితో నిజంగా సేవించాలనుకొనేవారికి అవసరమైన నివాసం, ఇతర అవసరతలను టోనీ అలామో క్రైస్తవ పరిచర్యలు తీరుస్తాయి.

**ఈ క్రింది ప్రదేశాల్లో ప్రతి సాయంత్రం 8 గంటలకు, మరియు ఆదివారం సాయంత్రం 3 గంటలకు ఆరాధన కార్యక్రమం జరుగును.**

**లాస్ ఏంజిలస్ ప్రాంత సంఘం:** 13136 Sierra Hwy., Canyon Country, California 91390

**ఆర్కన్సాస్ లోని సంఘం:** 4401 Windsor Dr., Fort Smith, Arkansas 72904

ఎలిజబెత్, న్యూజెర్సీలోనూ, టెక్సార్కానా, ఆర్కన్సాస్‌కు దక్షణంగా 15 నిమిషాల దూరంలో కూడా ఆరాధనకార్యక్రమాలు జరుపబడును.

ఆరాధనకార్యక్రమాలు జరిగే స్థలం తెలిసికోవడానికి ఫోన్ చేయండి. **ప్రతి ఆరాధన కార్యక్రమం తర్వాత భోజనం ఏర్పాటు చేయబడును.**

**ఆరాధనకార్యక్రమాలకు రావడానికి ఈ క్రింది ప్రదేశంనుండి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడును (తిరుగు ప్రయాణ ఏర్పాటుకూడా కల్పించబడును):**

ప్రతిరోజూ సాయంత్రం 6:30 కు, ఆదివారం మధ్యాహ్నం 1:30, మరియు సాయంత్రం 6:30 కు, హాలీవుడ్ బులవార్డ్, హైలాండ్ అవెన్యూ, హాలీవుడ్, కాలిఫోర్నియా (Hollywood Blvd. & Highland Ave., Hollywood, California)

**పాతనిబంధనలోని 333 పైగా ప్రవచనాలు యేసు జీవితంలో ఎలా నెరవేరిందీ చూపుతూ పాస్టర్ అలామో రాసిన "మెస్సయ్య" అనే పుస్తకం గురించి అడగండి.**

**ప్రసంగాలు CD లేక టేపులో కూడా లభ్యమవుతున్నాయి.**

**ఈ సాహిత్యం సరైన రక్షణ ప్రణాళికను తెల్పుతుంది (అ.కా. 4:12). దీన్ని పారవేయకండి, ఇతరులకు అందించండి.**

**టోనీ అలామో సాహిత్యమంతా ఉచితంగా లభ్యమౌతుంది, అమ్మకానికి కాదు.**

**ఎవరైనా ఈ సాహిత్యాన్ని మీకు అమ్ముతుంటే, దయచేసి (479) 782–7370 కు మాకు బిల్లు చేస్తూ ఫోన్ చేయండి.**

ఇతర దేశాల్లో ఉన్న మీరు ఈ సాహిత్యాన్ని మీ స్వంత భాషల్లోకి తర్జుమా చేయాలని ప్రోత్సాహపరుస్తున్నాం. మీరు దీన్ని తిరిగి ప్రచురిస్తే, దయచేసి ఈ కాపీరైట్, రిజిస్ట్రేషన్ సమాచారాన్ని పొందుపరచండి.

© కాపీరైటు నవంబరు 1995, సర్వ హక్కులు వరల్డ్ పాస్టర్ టోనీ అలామో. ® రిజిస్టర్డ్ నవంబరు 1995 (Tony Alamo Christian Ministries Worldwide is a division of Music Square Church, Inc.)